క్లుప్తంగా

ఎల్‌ఓసీ పత్రాలు అందజేత

చిట్యాల : మున్సిపాలిటీలోని తొమ్మిదో వార్డుకు చెందిన శ్రీరామోజు రామజ్యోతి ఇటీవల అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. ఆమె వైద్యచికిత్సకు నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సహకారంతో మంజూరైన లక్షన్నర రూపాయల సీఎంఆర్ఎఫ్ ఎల్‌ఓసీ పత్రాలను మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య సోమవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

సంతకాల సేకరణ

చిట్యాల : వెలిమినేడు గ్రామాన్ని నూతన మండలంగా ఏర్పాటు చేయాలని కోరుతూ వెలిమినేడు మండల సాధన సమితి ఆధ్వర్యంలో సోమవారం సంతకాల సేకరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ, ఎంపీటీసీ దేశబోయిన స్వరూప, పీఏసీఎస్ వైస్ చైర్మన్ బోంతల అంజిరెడ్డి వెలిమినేడు గ్రామ సాధన సమితి సభ్యులు దేశబోయిన నర్సింహ, పోలగోని శివప్రసాద్, అఖిల పక్ష నాయకులు పాల్గొన్నారు.

టాయిలెట్లు ప్రారంభం

నల్లగొండ టౌన్ : యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సోషల్ ఫౌండేషన్ ద్వారా ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా పాతబస్తీలోని మాల్‌బౌలి ప్రభుత్వ బాలికల పాఠశాలలో నిర్మించిన టాయిలెట్లను రీజినల్ హెడ్ ఆర్. సత్యనారాయణ సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ మేనేజర్ హెడ్ వెంకటేశ్వర్లు, కె.యుగంధర్, చీఫ్ మేనేజర్ రాజేశ్వరి, ప్రధానోపాధ్యాయురాలు లలితాదేవి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

సీసీ రోడ్లకు శంకుస్థాపన

మర్రిగూడ : మండలంలోని మేటిచందాపురం గ్రామంలో సీసీ రోడ్ల పనులకు నామాపురం ఎంపీటీసీ ఊరిపక్క సరితానగేష్ సోమవారం శంకుస్థాపన చేసి ప్రారంభించారు. లపంగి భిక్షం, ఐతగోని మారయ్య, రవి పాల్గొన్నారు.

కేవీపీఎస్ ఆవిర్భావ దినోత్సవం

నల్లగొండ టౌన్ : కేవీపీఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గొల్లగూడలో కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున సోమవారం జెండా ఆవిష్కరించారు. గాదె నర్సింహ, బొల్లు రవీందర్, కోట సైదులు, రాధాకృష్ణ పాల్గొన్నారు.
చిట్యాల : కేవీపీఎస్ 25వ ఆవిర్భావ దినోత్సవాన్ని సోమవారం చిట్యాల పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జెండాను రాష్ట్ర కమిటీ సభ్యుడు జిట్ట నగేష్ ఎగురవేశారు. జిల్లా కమిటీ సభ్యుడు ఈసం రాజు, మండల అధ్యక్షుడు బొడ్డు బాబురావు, ఐతరాజు నర్సింహపాల్గొన్నారు.
నకిరేకల్ : కేవీపీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని నకిరేకల్‌లోని సీపీఎం కార్యాలయంలో సోమవారం ఘనంగా జరుపుకున్నారు. జిల్లా ఉపాధ్యక్షుడు వంటెపాక కృష్ణ జెండా ఆవిష్కరించారు. వంగూరు వెంకన్న, వంటెపాక నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

గట్టుప్పల్ మండల ఆవిర్భావ వేడుకలు

చండూరు : గట్టుప్పల్ మండల ఆవిర్భావ వేడుకలను సోమవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గట్టుప్పల్ సర్పంచు ఇడెం రోజా, తహసీల్దారు లావణ్య కేక్ కట్ చేశారు. ఇడెం కైలాసం, భీమగాని మల్లేశం, రాపోలు సత్తయ్య, మొదుగు బాల్‌రెడ్డి, బీపీఎల్ పున్న కిశోర్, పెద్దగాని రాఘవేందర్, చెరుపల్లి రమేష్, రమేష్, మాదగాని సత్తయ్య, యాదయ్య, రమా శంకర్, ధర్మానాయక్, శివ, ఐలయ్య, రమేష్, శంకరయ్య, మారయ్య తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనం అందించాలి

నాంపల్లి : కనీస వేతనం నెల రూ.18 వేలు అందించాలని కోరుతూ మండలంలోని ఆశావర్కర్లు చేస్తున్న సమ్మె సోమవారం 5వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా వారు స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట గాంధీ జయంతి నిర్వహించి గాంధీ చిత్రపటానికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా నాట్య మండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, కవిత, సునిత, లలిత, శోభ, జ్యోతి, యాదమ్మ తదితరులు ఉన్నారు.

మేలు రకం విత్తనాలను ఎంపిక చేసుకోవాలి

కేతేపల్లి : రైతులు మేలు రకం పత్తి విత్తనాలు ఎంపిక చేసుకుని అధిక దిగుబడులు సాధించాలని నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి కోరారు. కేతేపల్లిలో సోమవారం నూజివీడ్ సీడ్స్ ఆధ్వర్యంలో నవనీత్ రకం వంగడంతో సాగు చేసిన పత్తి క్షేత్ర ప్రదర్శనలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామానికి చెందిన బీరం రాఘవరెడ్డి అనే రైతు నూజివీడు నవనీత్ రకం పత్తి విత్తనాలతో సాగుచేసి ఏపుగా ఎదిగిన పంటను మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన రైతులు పరిశీలించారు. కేతేపల్లి ఎంపీటీసీ ఎర్రబోయిన వెంకన్నయాదవ్, సైదులు, నాగయ్య, అశోక్, లక్ష్మణ్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.


శాకాహారమే భుజించాలని నల్లగొండలో ర్యాలీ నిర్వహిస్తున్న పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీ సభ్యులు

దత్తత తీసుకుని అభివృద్ధి చేసిన కేసీఆర్

- రాష్ట్ర మున్సిపల్, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్
- నల్లగొండలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

నల్లగొండ టూటౌన్ : అభివృద్ధిలో వెనుకబడిన నల్లగొండ జిల్లా కేంద్రాన్ని దత్తత తీసుకుని అభివృద్ధి చేసి సీఎం కేసీఆర్ ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని రాష్ట్ర మున్సిపల్, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. సోమవారం నీలగిరి పట్టణంలోని మర్రిగూడ బైపాస్ వద్ద రూ.45 కోట్లతో ఫ్లైఓవర్ బ్రిడ్జి పనులకు శిలాఫలకం ఆవిష్కరణ, రూ.146 కోట్లతో పట్టణంలో రోడ్ల విస్తరణ, సెంట్రల్ లైటింగ్‌ను మంత్రి జగదీశ్‌రెడ్డి, కలెక్టర్ ఆర్‌వి. కర్ణన్, ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డితో కలిసి కేటీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీలగిరి పట్టణంలో ఇరుకుగా ఉన్న రోడ్లను విస్తరించడంతోపాటు పట్టణాన్ని బ్రహ్మాండంగా అభివృద్ధి చేశామన్నారు.

మంత్రి కేటీఆర్‌పై పూల వర్షం..

జిల్లా కేంద్రంలో అభివృద్ధి పనులు ప్రారంభించడానికి వచ్చిన మంత్రి కేటీఆర్‌కు బీఆర్ఎస్ నాయకులు మర్రిగూడ బైపాస్ వద్ద బొకేలు అందజేసి ఘన స్వాగతం పలికారు. మర్రిగూడ బైపాస్ జంక్షన్ నుంచి ప్రధాన రహదారి పొడవునా రోడ్డుకు ఇరువులా ఉన్న విద్యార్థులు మంత్రి కేటీఆర్‌పై పూల వర్షం కురిపించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ బండానరేందర్‌రెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, డీసీసీబీ మాజీ డైరెక్టర్ పిల్లలమర్రి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

నల్లగొండ టౌన్ : జిల్లా కేంద్రంలోని గడియారం సెంటర్‌లో పలు అభివృద్ధి పనులకు ఏర్పాటు చేసిన శంకుస్థాపన శిలాఫలకాలను మంత్రి కేటీఆర్, విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి ఆవిష్కరించారు. రూ.90.61 కోట్ల వ్యయంతో నిర్మించనున్న నల్లగొండ కళాభారతి పనులకు, రూ.139.21 కోట్ల వ్యయంతో ఉదయ సముద్రం ట్యాంక్‌బండ్ సుందరీకరణ, రూ.55 కోట్ల వ్యయంతో పట్టణంలోని అన్ని వార్డులు, విలీన గ్రామాల్లో చేపట్టనున్న అభివృద్ధి పనుల శంకుస్థాపనకు శిలాఫలకాలను ఆవిష్కరించారు. అదేవిధంగా రూ.56.75 కోట్ల వ్యయంతో అమృత్ 2.0 మిషన్ భగీరథ పథకం పనులు, రూ.216.19 కోట్ల వ్యయంతో వార్డుల్లో మిగిలిపోయిన యూజీడీ పనులకు, రూ.6.25 కోట్ల వ్యయంతో గడియారం సెంటర్‌లో నిర్మించనున్న 6 సూట్‌ల అతిథి గృహ పనులకు, రూ.6 కోట్ల వ్యయంతో కలెక్టరేట్ వద్ద నిర్మించనున్న ఆర్అండ్‌బీ డివిజన్ కార్యాలయం పనులకు, రూ.12 కోట్ల వ్యయంతో నిర్మించనున్న వేర్ హౌజింగ్ కమర్షియల్ కాంప్లెక్స్ పనులకు ఏర్పాటు చేసిన శిలాఫలకాలను ఆవిష్కరించారు. రూ.40. లక్షల వ్యయంతో నిర్మించిన సుభాష్ చంద్రబోస్ విగ్రహ జంక్షన్, రూ.1.66 కోట్ల వ్యయంతో నిర్మించిన షెల్టర్ ఫర్ అర్బన్ హోంలెస్, రూ.1.11 కోట్ల వ్యయంతో నిర్మించిన రైతు బజార్, రూ.50 లక్షల వ్యయంతో నిర్మించిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జంక్షన్‌ను గడియారం సెంటర్ నుంచే వర్చువల్‌గా ప్రారంభించారు.

చేనేత లబ్ధిదారులకు ఫ్రేమ్ మగ్గాల పంపిణీ

రామగిరి(నల్లగొండ) : పట్టణంలోని పాల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గట్టుప్పల్, తేరేటుపల్లి క్లస్టర్ చేనేత కార్మికులకు ఫ్రేమ్ మగ్గాలను మంత్రి కేటీఆర్ అందజేశారు. మునుగోడు నియోజకవర్గంలోని గట్టుప్పల్ 600 మంది, తేరేటుపల్లి 101 మంది లబ్ధిదారులు ఉండగా గట్టుప్పల్ క్లస్టర్‌కు 434, తేరేటుపల్లి క్లస్టర్‌కు 59 మగ్గాలను పంపిణీ చేశారు. అదేవిధంగా టీ నేతన్న మొబైల్ యాప్‌ను కేటీఆర్ ప్రారంభించారు. ఈ యాప్ జియో ట్యాగ్ లూమ్, ఆధార్ ఆధారిత ధృవీకరణ, వీవర్ ఐడీ, ఉత్పత్తితో చేనేత కార్మికులు, అనుబంధ కార్మికుల సమగ్ర సమాచారాన్ని తెలుసుకోవడానికి రూపొందించారు. అంతకుముందు కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, చేనేత, జౌళి శాఖ అధికారులు, చేనేత సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

మంత్రి కేటీఆర్‌కు వినతి

బ్రాహ్మణులు బెస్ట్ స్కీం ద్వారా పొందే రుణాలు, విదేశీ విద్యా రుణాలను త్వరితగతిన అందేలా ప్రభుత్వం చొరవ చూపాలని కోరుతూ మంత్రి కేటీఆర్‌కు తెలంగాణ రాష్ట్ర అఖిల బ్రాహ్మణ సంక్షేమ సంఘం ప్రతినిధులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు బొల్ల వేణుగోపాలరావు, శ్రీనివాసరావు, నాగేంద్ర ప్రసాద్, బి.శ్రీనివాస్‌రావు, ఫణి ఆచార్య, నవీన్‌శర్మ, యాదగిరిరావు తదితరులు ఉన్నారు.

సమీకృత మార్కెట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కంచర్ల

నల్లగొండ టూటౌన్ : నల్లగొండ పట్టణంలోని బీట్ మార్కెట్‌లో రూ.8 కోట్లతో నిర్మించిన వెజ్, నాన్ వెజ్ సమీకృత మార్కెట్‌ను నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అన్ని ఒకేచోట దొరికేవిధంగా మార్కెట్ నిర్మించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు ఎన్.భాస్కర్‌రావు, చిరుమర్తి లింగయ్య, రవీంద్రకుమార్, కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, నోముల భగత్, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ కేవీ. రమణాచారి, మార్కెట్ చైర్మన్ చీర పంకజ్‌యాదవ్ కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.


బీట్ మార్కెట్‌లో వెజ్ నాన్ వెజ్ మార్కెట్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్ కర్ణన్ , ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి


కేటీఆర్‌కు తమ సమస్యలు వివరిస్తున్న అర్చక సంఘం ప్రతినిధులు


మంత్రి కేటీఆర్‌తో మాట్లాడుతున్న నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి


చేనేత కార్మికురాలికి సర్టిఫికెట్ అందిస్తున్న కేటీఆర్


కేటీఆర్ సభకు వెళ్తున్న నాయకులు

స్వర్ణకారుల సంఘం అధ్యక్షుడిగా భిక్షమాచారి

చండూరు(గట్టుప్పల్) : గట్టుప్పల్‌లో సోమవారం జరిగిన స్వర్ణకారుల సంఘం సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. స్వర్ణకారుల సంఘం మండల అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన మహేశ్వరం భిక్షమాచారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

కాంగ్రెస్‌లో చేరిక

కనగల్ : మండల పరిధిలోని కురంపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు సోమవారం భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు గడ్డం అనూప్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ నర్సింగ్ శ్రీనివాస్‌గౌడ్, దేవిరెడ్డి వెంకట్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు కూసుకుంట్ల రాజిరెడ్డి, నంద్యాల లక్ష్మారెడ్డి, జెట్టి శ్యాంసుందర్, రవీందర్‌రెడ్డి, పోలె విజయ్, దోటి సురేష్, వెంకన్న తదితరులున్నారు.

ఉచిత వైద్యశిబిరం

నార్కట్‌పల్లి : మండల కేంద్రంలోని ఆదరణ వృద్ధాశ్రమంలో వృద్ధులకు గాంధీ జయంతి సందర్భంగా నల్లగొండ జిల్లా న్యాయ సేవా సమితి సెక్రటరీ దీప్తి ఆధ్వర్యంలో సోమవారం వైద్యశిబిరం నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామకృష్ణ, సీహెచ్ఓ శ్రీరాములు, వలంటీర్లు షబ్బీర్, శ్రీశైలాచారి, రమేష్,, అరుణజ్యోతి, శ్రీకాంత్, మహమ్మద్, నిర్వాహకులు కృష్ణ, కవిత తదితరులు పాల్గొన్నారు.

తాటికల్‌లో..

నకిరేకల్ : మండలంలోని తాటికల్ శివారులో గల వృద్ధాశ్రమంలో సోమవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. వృద్ధులకు బీపీ పరీక్షలు చేసి ఉచితంగా మందులు, పండ్లు, బిస్కెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు ఉప్పల వెంకటరమణ, డాక్టర్ వీరబ్రహ్మం, జోన్ చైర్మన్ రావిరాల అశోక్, బొల్లం శోభా కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు అరెస్టులు

నల్లగొండ టౌన్ : జిల్లా కేంద్రంలో మంత్రులు కేటీఆర్, జగదీశ్‌రెడ్డి పర్యటన సందర్భంగా బహుజన సమాజ్ పార్టీ నాయకులను సోమవారం పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం అప్రజాస్వామికమని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు పూదరి సైదులు అన్నారు. సోమవారం ఆయన స్థానికంగా విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సమావేశంలో ఆదిమల్ల గోవర్దన్, పంబాల అనిల్‌కుమార్, కోడి భీంప్రసాద్, కత్తుల కాన్షీరాం, పోకల ఎలిజబెత్, కవిత, కుమార్ పాల్గొన్నారు.
కేతేపల్లి : నల్లగొండలో మంత్రి కేటీఆర్ పర్యటన సందర్భంగా సోమవారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఎన్ఎస్‌యూఐ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్టయినవారిలో ఎన్ఎస్‌యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లి అంజన్‌కుమార్ యాదవ్, నోముల లక్కి,.మున్న సందీప్, సింహాద్రి, ప్రణయ్ తదితరులు ఉన్నారు.
చండూరు(గట్టుప్పల్) : జిల్లా కేంద్రంలో మంత్రి కేటీఆర్ పర్యటన సందర్భంగా గట్టుప్పల్ మండల కాంగ్రెస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి స్టేషన్‌లో ఉంచారు. అరెస్టయినవారిలో కాంగ్రెస్ పట్టణ ఉపాధ్యక్షుడు నల్లవెల్లి కృష్ణయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పెద్దగాని నరేందర్, పట్టణ అధ్యక్షుడు ఆది, ప్రధాన కార్యదర్శి పున్న శివ, ఉపాధ్యక్షుడు భీమగాని శివ, పగిళ్ల గణేశ్ తదితరులు పాల్గొన్నారు.
చండూరు : మంత్రి కేటీఆర్ జిల్లా పర్యటన సందర్భంగా బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు పేరల గణేశ్‌తోపాటు పలువురు బీజేవైఎం నాయకులను సోమవారం పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి స్టేషన్‌లో ఉంచారు.

ఆర్థికసాయం అందజేత

నల్లగొండ రూరల్ : తల్లిదండ్రులు లేని ముగ్గురు ఆడపిల్లలకు భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సోమవారం నల్లగొండలోని క్యాంపు కార్యాలయంలో లక్షా యాభై వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. నల్లగొండ మండలంలోని బుద్ధారం గ్రామానికి చెందిన పోలె అశ్విని, సోని, గాయిత్రిలకు తల్లీ తండ్రి లేరు. వారు కూలి పనులు చేసుకుని జీవనం కొనసాగిస్తున్నారు. ఆడపిల్లల పరిస్థితిని కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసుకుని ఒక్కొక్కరికి రూ.50 వేల చొప్పున ఎంపీ అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, ఎంపీపీ సుమన్, బుద్ధారం గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.
కనగల్ : మండల పరిధిలోని ఇస్లాంనగర్‌కు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త చాంద్‌పాష అనారోగ్యంతో మృతిచెందాడు. ఆయన కుటుంబానికి ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి రూ.20 వేల ఆర్థిక సహాయాన్ని ఎంపీపీ కరీంపాష ద్వారా సోమవారం అందజేశారు. ఆయన వెంట పీఏసీఎస్ చైర్మన్ వంగాల సహదేవరెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శేఖర్‌రెడ్డి, సర్పంచ్ ఇస్లావత్ హేమనాయక్ ఉన్నారు.
కనగల్ : ఇస్లాంనగర్ గ్రామపంచాయతీకి చెందిన చాంద్‌పాషా అనారోగ్యంతో మృతి చెందాడు. బాధిత కుటుంబానికి భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పంపిన రూ.20 వేల ఆర్థికసాయాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గడ్డం అనూప్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ నర్సింగ్ శ్రీనివాస్‌గౌడ్, దేవిరెడ్డి వెంకట్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కూసుకుంట్ల రాజు రెడ్డి అందజేశారు.
కనగల్ : మండల కేంద్రానికి చెందిన పాలకూరి కృష్ణయ్య ఇటీవల గుండెపోటుతో మృతిచెందాడు. ఆయన కుటుంబ సభ్యులను సోమవారం బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్ పరామర్శించి రూ.20 వేల ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట బీజేపీ మండల అధ్యక్షుడు పులకరం భిక్షం, బైరగోని అశోక్, నీలకంఠం వెంకన్న, పాలకూరి నాగేష్ తదితరులున్నారు.
మునుగోడు: కోతులారం గ్రామానికి చెందిన పోలోజు శంకరయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఆ కుటుంబానికి అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సూర్యప్రకాశ్ సోమవారం రూ.10 వేల ఆర్థిక సహాయం అందచేశారు.

ప్రతి గ్రామానికి బీటీ రోడ్డు వేయిస్తా

మునగోడు : నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి బీటీ రోడ్డు వేయిస్తానని, ఇప్పటికే దాదాపు 90 శాతం గ్రామాల్లో రోడ్లు వేయించామని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కోతులారం గ్రామంలో వాగుపై వంతెన, కల్వకుంట్ల–వెల్మకన్నె, చొల్లేడు–బోడంగిపర్తి గ్రామాల బీటీ రోడ్ల పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప ఎన్నిక అనంతరం నియోజకవర్గంలోని దాదాపు 50 గ్రామాలకు గల లింక్ రోడ్లను బీటీ రోడ్లుగా మార్చేందుకు దాదాపు రూ. 150 కోట్ల నిధులు మంజూరు చేయించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కర్నాటి స్వామి, పంచాయతీరాజ్ డీఈ రఘుపతి, ఎంపీడీఓ ఆర్.భాస్కర్ గౌడ్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు జాజుల పారిజాతసత్యనారాయణ, పగిళ్ల భిక్షం, జనిగల మహేశ్వరిసైదులు, చెర్కు కృష్ణయ్య, వనం నిర్మలయాదయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బండా పురుషోత్తం రెడ్డి, పాల్వాయి జూనియర్ గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి

గృహలక్ష్మి పథకంలో అనర్హులకు ఇళ్లు మంజూరు చేశారని, అర్హులకు న్యాయం చేయాలని కోరుతూ మండలంలోని చొల్లేడు గ్రామానికి చెందిన దాదాపు 15 మంది ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. స్పందించిన ఎమ్మెల్యే..అర్హులైయినా ప్రతి ఒక్కరికి అందేలా చర్యలు తీసుకోవాలని స్థానిక ఎంపీడీఓకు సూచించారు.

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

చండూరు : నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నానని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. చండూరు మండలంలో సుమారు రూ.17.5 కోట్ల విలువ గల పలు అభివృద్ధి పనులకు సోమవారం ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. నెర్మట గ్రామంలో బ్రిడ్జి, పీడబ్ల్యూడీ రోడ్డు నుంచి జోగుగూడెం వరకు బీటీ రోడ్డు, తిమ్మారెడ్డిగూడెం నుంచి నాంపల్లి రోడ్ వరకు బీటీ రోడ్డు, గుండ్రపల్లి నుంచి చొప్పరివారిగూడెం బీటీ రోడ్డు, చొప్పరివారిగూడెం నుంచి లక్కినేనిగూడెం బీటీ రోడ్డు, ఉడుతలపల్లి నుంచి దుబ్బగూడెం, పీడబ్ల్యూడీ రోడ్డు నుంచి పడమటితాళ్ల వరకు, తాస్కానిగూడెం నుంచి శిర్దేపల్లి వరకు బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపనలు చేశారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొమ్మరబోయిన వెంకన్న అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ పల్లె కళ్యాణి, వెంకటేశం, ఎంపీడీఓ యాకూబ్‌నాయక్, మాజీ ఎంపీపీ తోకల వెంకన్న, కోడి వెంకన్న, ఉజ్జిని అనిల్ రావు, మధుసూదన్, పెండ్యాల గీతా, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.


మునుగోడు : బీటీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

గాంధీ విగ్రహాలకు అంగన్‌వాడీల వినతి

చండూరు : సమ్మెలో భాగంగా అంగన్‌వాడీ సిబ్బంది తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందించారు. ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు దోటి వెంకన్న, శివ, ధనుంజయ్య, కేదారి, జగదీశ్వర, సునీత, విజయనిర్మల, శోభ, పార్వతమ్మ, తార, హైమావతి, పద్మ, కళ్యాణి, అనూష తదితరులు పాల్గొన్నారు.

అబద్ధపు హామీలు నమ్మొద్దు

మునుగోడు : త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని బీఆర్ఎస్ పార్టీ అంగన్‌వాడీలకు అబద్ధపు హామీలు ఇస్తోందని, వాటిని నమ్మి భవిష్యత్‌ను పాడుచేసుకోవద్దని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చెలమల్ల కృష్ణారెడ్డి అన్నారు. 22 రోజులుగా ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట దీక్ష చేస్తున్న అంగన్‌వాడీ సిబ్బందికి ఆయన మద్దతు పలికి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పోలగోని సత్యం గౌడ్, నన్నూరి విష్ణువర్ధన్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాల్వాయి చెన్నారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సురిగి నర్సింహగౌడ్, ఏఐటీయూసీ గౌరవ సలహాదారు చాపల శ్రీను తదితరులు పాల్గొన్నారు.
మర్రిగూడ : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండల కేంద్రంలో అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె సోమవారానికి 22వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా అంగన్‌వాడీ సిబ్బంది గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి వినతిపత్రం అందజేశారు. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య, పీఎస్ఎం జిల్లా కార్యదర్శి చెల్లం పాండురంగారావు, అంగన్‌వాడీ సిబ్బంది ఆర్.శోభ, రజిత, శోభారాణి, సువర్ణ, విఘ్నేశ్వరి, అనంతలక్ష్మీ, లక్ష్మీ, అరుణ, పద్మ, సులోచన పాల్గొన్నారు.
నకిరేకల్ : అంగన్‌వాడీ సిబ్బంది సమ్మెలో భాగంగా సోమవారం నకిరేకల్‌లో మహాత్మాగాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. సీఐటీయూ నేత వంటెపాక వెంకటేశ్వర్లు, పాడిచెట్టి నాగమణి, లతీఫా, సుజాత, సుబాషిని, అరుణ, శోభ, చంద్రమ్మ, వెంకటమ్మ, లక్ష్మీ, అండాలు, సైదమ్మ, జ్యోతి, కమల తదితరులు పాల్గొన్నారు.
నార్కట్‌పల్లి : తమ సమస్యల పరిష్కారానికి కృషిచేసేవిధంగా పాలకుల మనసు మార్చాలని కోరుతూ సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మహాత్మాగాంధీ చిత్రపటానికి అంగన్‌వాడీ సిబ్బంది వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి, యాదమ్మ, సైదమ్మ, వేముల లక్ష్మి, విజయ, ప్రజ్ఞాపురం ఉమా తదితరులు ఉన్నారు.


నకిరేకల్ : గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది

గ్రామీణ రోడ్ల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం


కట్టంగూర్ : శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

కట్టంగూర్ : గ్రామీణ ప్రాంతాల్లో లింక్‌రోడ్ల అభివృద్ధే బీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయమని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. సోమవారం మండలంలోని పిట్టంపల్లి గ్రామంలో పిట్టంపల్లి నుంచి బాదెగూడెం వరకు రూ.33.50 లక్షలతో నిర్మించే బీటీ రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులు చెప్పే మాయమాటలు నమ్మి మోసపోవద్దన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జెల్లా ముత్తిలింగయ్య, జెడ్పీటీసీ తరాల బలరాములు, పీఏసీఎస్ చైర్మన్ నూక సైదులు, సర్పంచ్ పనస సైదులు, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు పాలడుగు హరికృష్ణ, మండల కోఆప్షన్ సభ్యుడు ఎస్ జానీపాష, నరేందర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె

చండూరు : మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బొట్టు శివకుమార్, సీఐటీయూ మండల కన్వీనర్ జేరిపోతుల ధనంజయగౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం చండూరు పట్టణంలోని గాంధీ విగ్రహానికి వారు వినతిపత్రం అందించారు. అనంతరం మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలన్నారు. గంజి కృష్ణయ్య, వాణి, పల్లె కవిత, సీత యాదమ్మ, కవులమ్మ, రాములమ్మ, సుగుణమ్మ, ఇరిగి యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.
చిట్యాల : ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికులకు నెలకు రూ.26 వేల వేతనం చెల్లించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నారబోయిన శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాలలో సోమవారం మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులు చేపట్టిన నిరవధిక సమ్మెను ఆయన ప్రారంభించి మాట్లాడారు. మేడి హంస, అనసూర్యమ్మ, నోముల విజయ, పద్మ, జయమ్మ, మల్లమ్మ పాల్గొన్నారు.
కట్టంగూర్ : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మధ్యాహ్న భోజన కార్మికులు సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో గాంధీజీ చిత్ర పటానికి వినతిపత్రం అందజేశారు. పెంజర్ల సైదులు, శోభ, యాదమ్మ, మంగమ్మ, సరిత, రేవతమ్మ, లక్ష్మి, శైలజ పాల్గొన్నారు.

మీడియా రక్షణ చట్టాన్ని అమలు చేయాలి

మర్రిగూడ : దేశవ్యాప్తంగా జర్నలిస్టులకు మీడియా కమిషన్ ఏర్పాటు చేయడంతోపాటు రక్షణ చట్టాన్ని అమలు చేయాలని ఐజేయూ ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహానికి మండలంలోని జర్నలిస్టులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జర్నలిస్టులు ఆకుల రఘుమయ్య, మహేశ్వరం సతీష్, కుక్కడపు ముత్యాలు, గొట్టిముక్కల ప్రకాశ్, గునగంటి యాదయ్య, పగడాల అంజి పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహానికి రాజీనామా పత్రం అందజేత

నాంపల్లి : పాత తాలుకా కేంద్రమైన నాంపల్లిని రెవెన్యూ డివిజన్ చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం మహ్మదాపురం సర్పంచ్ మల్గిరెడ్డి చంద్రారెడ్డి నాంపల్లి మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహానికి రాజీనామా పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి, కొరే సాయిరాం, గాలేంక గురుపాదం, గాదేపాక వేలాద్రి, ఊరుపాక వెంకటయ్య, మల్లయ్య, సంజీవ, నాగరాజు తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థిని మార్చాలి


గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న చాడ కిషన్‌రెడ్డి

నల్లగొండ టూటౌన్ : నల్లగొండ నియోజకవర్గంలో ఒంటెద్దు పోకడ అవలంబిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల భూపాల్ రెడ్డిని మార్చాలని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్ రెడ్డి అధిష్టానాన్ని కోరారు. సోమవారం మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా నల్లగొండ పట్టణంలోని రామగిరిలో గాంధీ విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. అభివృద్ధి సంక్షేమ పథకాల్లో తన సొంత అనుచరులకు లబ్ధి చేకూరేవిధంగా ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.

జిల్లా జైల్‌లో ఖైదీల దినోత్సవం

నల్లగొండ క్రైం : గాంధీ జయంతి సందర్భంగా జిల్లా జైల్‌లో ఖైదీల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జైల్‌లో గాంధీ విగ్రహానికి జిల్లా జడ్జి కలెక్టర్, ఎస్పీ, జైల్ అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా జడ్జి నాగరాజు మాట్లాడుతూ ఖైదీలకు ఇచ్చే శిక్షను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కలెక్టర్ కర్ణన్ మాట్లాడుతూ ఖైదీలు జైలు నుంచి విడుదలైన తర్వాత ఉపాధి కల్పించేలా జైలులో శిక్షణ ఇవ్వాలన్నారు. ఎస్పీ అపూర్వరావు జిల్లా జైల్ సూపరింటెండెంట్ దేవ్‌లా నాయక్, దీప్తి, జైలర్ జగదీశ్వర్ రెడి తదితరులు పాల్గొన్నారు.


గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న జడ్జి, కలెక్టర్, ఎస్పీ, జైల్ అధికారులు

మహాత్మాగాంధీకి ఘన నివాళి

నల్లగొండ, నకిరేకల్, మునుగోడు నియోజకవర్గాల్లో జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ విగ్రహాలకు, చిత్రపటాలకు ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

– సాక్షి నెట్‌వర్క్


చండూరు : గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల


నల్లగొండ టౌన్ : గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జెడ్పీ చైర్మన్ నరేందర్‌రెడ్డి


నకిరేకల్ : గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య